## ఆరెకటికల సంక్షేమానికి కృషి

కీసర: ఆరెకటికల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేత కందాడి అంజిరెడ్డి అన్నారు. శనివారం కీసర మండల ఆరెకటిక సంఘం 15వ వార్షికోత్సవం, నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసర మండల ఆరెకటిక సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా, కీసర మండల ఆరెకటిక సంఘం అధ్యక్షులు రామ్‌జీ, ప్రధాన కార్యదర్శి చందులాల్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సతీష్, కోశాధికారి రామ్‌లాల్, మాజీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, సాయికిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ దేవ

మేడ్చల్: ఆపద సమయంలోని పేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ జాకట దేవ అన్నారు. అత్వెల్లి మూడవ వార్డుకు చెందిన దివ్యకు ఇటీవల సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆమెకు రూ. 27,500 మంజూరు అయింది. దీంతో దానికి సంబంధించిన చెక్కును జాకట దేవ అందజేశారు.

## నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి



పనులు ప్రారంభిస్తున్న చైర్ పర్సన్, కౌన్సిలర్

మేడ్చల్: అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలో 20వ వార్డులో సీసీ రోడ్డు పనులను శనివారం దీపిక నర్సింహారెడ్డి కౌన్సిలర్ సాటీమాధవి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతలో రాజీపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ఆటల్లో ప్రతిభ కనబరిచిన మేడ్చల్ విద్యార్థులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఆటలపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నగరంలోని రామాంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుంధతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## క్రమశిక్షణ గల నాయకుడు ప్రేమ్‌లాల్ : మంత్రి ఉత్తమ్

సాక్షి,సిటీబ్యూరో: క్రమశిక్షణ గల నాయకుడు ప్రేమ్‌లాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. శనివారం ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రేమ్‌లాల్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలవేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమ్‌లాల్ మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఎలాంటి పార్టీ పని అప్పగించిన చిత్తశుద్ధి తో పని చేసిన నాయకుడన్నారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన నాయకులను పార్టీ గుర్తించాలన్నారు. కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో పట్టుదలతో పని చేయడం వల్లనే పార్టీ బలంగా ఉందన్నారు. ప్రేమ్‌లాల్ కుటుంబానికి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రేమ్‌లాల్ స్వచ్ఛమైన హిందీ మాట్లాడి గుర్తింపు తెచ్చుకున్నారని, చాలా క్రమశిక్షణ, ఓపిక ఉన్న నాయకుల్లో ఒకరన్నారు. సంతాప సభలో మాజీ పీసీసీ అధ్యక్షులు కేశవరావ్, వి.హనుమంతరావు, ఎమ్మెల్యే శామ్యూల్, కోదండరెడ్డి, మెట్టు సాయి కుమార్, నర్సింహ రెడ్డి, నూతి శ్రీకాంత్, బొల్లు కిషన్, ఫిరోజ్ ఖాన్, దీపాజ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లలో అసమ్మతి.. అవిశ్వాసాలు..!

- పదవులు కాపాడుకోవడానికి పార్టీ ఫిరాయింపులు
- నేటితో ముగిసిన మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం
- చివరి 10 రోజులలో కమీషన్ల కోసం జోరుగా శంకుస్థాపనలు




మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం

మేడ్చల్: అసమ్మతి.. అవిశ్వాసాలు..విహార యాత్రలు.. బుజ్జగింపులు.. చివరకు పార్టీ ఫిరాయింపులు ఇలా మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల, మున్సిపల్ కార్పొరేషన్ల పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలం ముగిసిపోయింది. మేడ్చల్ నియోజకవర్గంలోని 7 మున్సిపల్ కౌన్సిల్‌ల, మూడు కార్పొరేషన్‌ల పాలకవర్గం పదవీకాలం ఈనెల 26(నేటితో)తో ముగియనుంది. అయితే గడిచిన ఐదేళ్లలో పాలక వర్గం ప్రజా సంక్షేమం కంటే పదవులను కాపాడుకోవడానికి ఐదేళ్ల పుణ్యకాలం కాస్త గడిసిపోయింది.

**మొదటి నుంచి అసమ్మతులే...**

మేడ్చల్ నియోజకవర్గంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలు ఉండగా, జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్‌లు ఉన్నాయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికలలో అన్ని మున్సిపాలిటీలను, అన్ని కార్పొరేషన్‌లను అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. నాడు రాజకీయ హవా నడిపించిన మాజీ మంత్రి మల్లారెడ్డి పార్టీకి సేవ చేసిన వారికి, ప్రజాబలం ఉన్న వారు, సీనియర్లను పట్టించుకోకుండా కేవలం తన అనుచరులను చైర్మన్లు, మేయర్లను చేశారు. దీంతో అన్నింటిలో మొదటి నుంచి అసమ్మతి నెలకుంది.

**విహార యాత్రలు.. ప్యాకేజీలు.. బుజ్జగింపులు**

మేడ్చల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, దమ్మాయిగూడ, మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు అసమ్మతి బావుట ఎగురవేశారు. కౌన్సిలర్లను బుజ్జగించడానికి పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగంలోకి దిగారు. గోవా ట్రిప్పులు, మలేషియా, సింగపూర్, బ్యాంకాక్ వంటి విదేశాల యాత్రాలు, అసమ్మతి గ్రూపులో ఉన్న వారికి లక్షల్లో ప్యాకేజీలు ఇప్పించి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఎవరూ గీత దాటకుండా తనదైన స్టైల్‌లో రాజకీయం నడిపించారు. బీఆర్ఎస్ ఉన్నన్నీ రోజులు కౌన్సిలర్లు నిత్యం అసమ్మతితో రగులుతూనే ఉంటూ బహిరంగ వేదికలపై సొంత పార్టీ మేయర్‌లు, చైర్మన్లపై అవినీతి ఆరోపణలు చేస్తూ రాజకీయాలను రక్తికట్టించారు.

**అధికారం కోల్పోగానే..**

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేడ్చల్ నియోజకవర్గంలోని సగం స్థానిక సంస్థలలో రాజకీయం పూర్తిగా మారిపోయింది. జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేటర్లను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేర్చుకుని ఏకంగా అవిశ్వాసాలు పెట్టి తమ అనుచరులను మేయర్‌లుగా చేసుకున్నారు. మేడ్చల్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల చైర్మన్‌లు కాంగ్రెస్‌లో చేరగా, నాగారం చైర్మన్ బీజేపీలో చేరి తమ పదవులను కాపాడుకున్నారు.

**చివరి సమయంలో అంతా హడావుడి..**

పార్టీ అధికారంలో ఉండి నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నా మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల పాలకవర్గాలు పెద్దగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లు, మురికి కాలువలు, నిర్మించడం తప్ప ఎక్కడా స్పష్టమైన అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నాయకులు తమ పదవులు కాపాడుకోవడానికి ఇచ్చిన సమయం ప్రజలకు ఇవ్వలేదని పలువురు పేర్కొంటున్నారు. అయితే చివరి రోజుల్లో మాత్రం ప్రజాప్రతినిధులు తెగ హడావుడి చేశారు. అప్పటి మొదలు పెట్టని పనులను కూడా ప్రారంభోత్సవాలు చేశారు. అయితే కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ల కోసమే ఇలా హడావుడి చేస్తున్నారంటూ పలువురు బాహటంగానే విమర్శించారు.

## పదవులు లేకున్నా ప్రజాసేవలో ముందుంటాం

నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో చంద్రారెడ్డి

కీసర: పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందుంటామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పాలక వర్గం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో శనివారం నాగారం సత్యనారాయణకాలనీ కమ్యూనిటీ హాల్‌లో 17వ వార్డు పరిధిలోని కాలనీ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకాలంగా మున్సిపల్ చైర్మన్ హోదాలో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 25 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న తాను మున్ముందు కుడా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు కౌకుట్ల అనంత రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, హరిబాబు, దిద్య దయాకర్‌రావు, అన్నంరాజు సుమిత్ర సురేష్ , అన్నంరాజు లావణ్య శ్రీనివాష్, కౌకుట్లమమత కృష్ణారెడ్డిడ్డి, కొమురెల్లి అనితా సుధాకర్‌రెడ్డి, చింతల సరితా రమేష్, ఎలిజాల నాగేష్‌గౌడ్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, శ్యాం సుందర్, బాలయ్య, సదానందం, గౌస్, పుండరీకం , వెంకటేశం, కావేరి, రవీందర్, బాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కిషోర్, త్యాగరాజు, దామోదర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు బీజేపీ నాయకుల వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో అర్హత ఉన్న అందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ పట్టణ బీజేపీ నాయకులు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. మేడ్చల్‌లో అర్హత ఉన్న వారికి కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు డబుల్‌బెడ్‌రూం మంజూరు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులు సమగ్ర విచారణ చేసి అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షురాలు శైలహరినాథ్, ప్రధాన కార్యదర్శులు ప్రేందాస్, నాయకులు కిషన్‌రావు, లక్ష్మణ్, రాజు, వంశీవంజరి, అర్జున్ ,శ్రీనివాస్‌గౌడ్, రాఘవరెడ్డి, వంశీ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ. 2.21 కోట్ల నిధులు కేటాయింపు

పోచారం: మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.2.21కోట్ల నిధులను కేటాయిస్తూ పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడి తెలిపారు. శనివారం పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ కెమెరాలు, విలీన గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, ప్రజా పాలన నిర్వహణ, స్టేషనరీ కొనుగోలు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వసతుల కల్పనపై చర్చ జరిగిందన్నారు. ఐదేళ్ల పాలనలో రూ.60కోట్లతో భవనాలు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కమినషర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు మహేష్, ధనలక్ష్మి, శ్రీలత, రాజశేఖర్, బాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు అక్రం అలీ,దాసరి శంకర్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన వీడ్కోలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పాలక వర్గం పనితీరును ప్రశంసించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటరు దినోత్సవంలో చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగారం జిల్లా పరిషత్ స్కూల్‌లో నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేస్‌యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇక రాంపల్లి ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త ఓటర్లను కమిషనర్ భాస్కర్‌రెడ్డి సన్మానించారు. కీసరలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంఈఓ శశిధర్, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు బిజ్జశ్రీనివాస్, అన్నంరాజు సుమిత్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చైర్‌పర్సన్ పావనీజంగయ్య



శంకుస్థాపన చేస్తున్న పావనీజంగయ్య

ఘట్‌కేసర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చైర్‌పర్సన్ పావనీజంగయ్య అన్నారు. అంకుషాపూర్, ఘనాపూర్, అవుషాపూర్, ఎదులాబాద్,మర్పల్లిగూడ గ్రామంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్‌తో కలిసి రూ. 60 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని గ్రామాలు అభివృద్ధి చెందాలని పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీబ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు సంగీత, మల్లేశ్, రవీందర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ఉదయ్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులతో ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన గౌడవెల్లి, మునీరాబాద్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, విక్రంరెడ్డి, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు హంసరాణి, మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎన్ఆర్‌జీలో 'ఏఐ హ్యాక్‌డే-2025'



హ్యాకథాన్‌లో విద్యార్థి బృందం

పోచారం: చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 'ఏఐ హ్యాక్‌డే' 2025 పేరుతో ఇంటర్నల్ హ్యాకథాన్ ఈవెంట్‌ను హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ, స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఈ విభాగాధిపతి డా. కె. రామేశ్వరయ్య మాట్లాడుతూ సీఎస్ఈ, ఏఐఎంఎల్, డేటా సైన్స్, ఐటీ నుంచి 40 విద్యార్థి బృందాలు హ్యాకథాన్‌లో పాల్గొన్నాయన్నారు. స్వేచ్ఛ మెంటర్ రాఖేష్ గుప్తా మాట్లాడుతూ కృత్రిమ మేధను విద్యార్థులు అభివృద్ధి చేయాలన్నారు. ఈవెంట్ కోఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.దుర్గా ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలరో కళాశాల డైరెక్టర్ డా.సీ.వీ.కృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, టీపీఓ కె.శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రజా పాలన సభలు కావవి.. కాంగ్రెస్ సభలు'




మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి, బస్వరాజ్‌గౌడ్

ఘట్‌కేసర్: ప్రజా సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సభలు ప్రజాపాలన సభలు కావని, అవి కాంగ్రెస్ సభలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎంపిక చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సభల పేరుతో పేదలను మోసం చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల్లో కోసం దరఖాస్తు చేసుకున్న పేదలందరికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మమత శర్మ, నరేశ్, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, శంకర్, సాయిరాం, రమేశ్, నరేందర్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## నేటి నుంచి సంక్షేమ పథకాలు అమలు

గ్రామాల్లో లాంఛనంగా ప్రారంభించేందుకు చర్యలు

సాక్షి,సిటీబ్యూరో: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోంటోంది. ఈ క్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందజేయటానికి చర్యలు తీసుకుంటున్నారు. నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను సర్వేలు, గ్రామ సభల ద్వారా ఎంపిక చేశారు. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రామ/వార్డు సభల్లో రేషన్ కార్డుల కోసం 33,435, ఇందిరమ్మ ఇళ్ల కోసం 27,086, రైతు భరోసా కోసం 378, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 1,245 దరఖాస్తులు వచ్చాయి. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొంటున్నారు.




## రైల్వే వంతెన బాధితులకు న్యాయం చేయాలి



టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసిన వంతెన బాధితులు

ఘట్‌కేసర్: పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన బాధితులకు న్యాయం జరిగేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌ను శనివారం కలిశారు. ఇళ్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు వచ్చేందుకు కృషి చేయాలని, కోర్టులో డిపాజిట్ చేసిన డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతా జమ చేయించా లని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, న్యాయవాది రాఘవరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కేటీఆర్, హరీశ్‌రావుల మాటామంతి

మేడ్చల్ రూరల్: మాజీ సీఎం కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి చెందడంతో శనివారం ఆమె అంత్యక్రియలు మేడ్చల్ మున్సిపాలిటీ పూడూర్ పరిధిలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు అక్కడే ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు మాట్లాడారు. వేతనాలు సరిగ్గా వస్తున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉందంటూ కార్మికులను ప్రశ్నించారు. వేతనాలు సరిగ్గా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. దీంతో మార్పు అంటే అర్థమైందా.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా తెలుస్తుందా అని అన్నారు. రేవంత్ ప్రభుత్వం అందరిని ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా పూడూర్ శ్మశాన వాటికలో అంత్యక్రియ ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బాబుయాదవ్‌లు పర్యవేక్షించారు.



పారిశుద్ధ్య కార్మికులతో కేటీఆర్, హరీశ్‌రావు

## ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్



సాక్షి,సిటీబ్యూరో: ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకున్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ఉద్యోగులందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ మైదానంలో విద్యార్థులు, యువకులతో కలసి జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్లకార్డులు చేబూని, ప్రత్యేక డ్రెస్సు, టోపీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి నాలుగుసార్లు ఓటరు నమోదు కార్యక్రమానికి అవకాశం కల్పిస్తోందన్నారు. ఓటరు నమోదు కోసం సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బీఎల్‌ఓలను సంప్రదించి ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకుని ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్ కుమార్, డీఆర్‌డీఓ సాంబశివరావు, డీఈఓ విజయకుమారి, ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్, డీపీఆర్‌ఓ స్వర్ణలత, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరెకటికల సంక్షేమానికి కృషి

**కీసర:** ఆరెకటికల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేత కందాడి అంజిరెడ్డి అన్నారు. శనివారం కీసర మండల ఆరెకటిక సంఘం 15వ వార్షికోత్సవం, నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసర మండల ఆరెకటిక సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా, కీసర మండల ఆరెకటిక సంఘం అధ్యక్షులు రామ్‌జీ, ప్రధాన కార్యదర్శి చందులాల్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సతీష్, కోశాధికారి రామ్‌లాల్, మాజీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, సాయికిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ దేవ

**మేడ్చల్:** ఆపద సమయంలోని పేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ జాకట దేవ అన్నారు. అత్వెల్లి మూడవ వార్డుకు చెందిన దివ్యకు ఇటీవల సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆమెకు రూ. 27,500 మంజూరు అయింది. దీంతో దానికి సంబంధించిన చెక్కును జాకట దేవ అందజేశారు.

## నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి



పనులు ప్రారంభిస్తున్న చైర్ పర్సన్, కౌన్సిలర్

**మేడ్చల్:** అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలో 20వ వార్డులో సీసీ రోడ్డు పనులను శనివారం దీపిక నర్సింహారెడ్డి కౌన్సిలర్ సాటిమాధవి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతలో రాజీపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ఆటల్లో ప్రతిభ కనబరిచిన మేడ్చల్ విద్యార్థులు

**మేడ్చల్:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఆటలపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నగరంలోని రామాంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుంధతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## క్రమశిక్షణ గల నాయకుడు ప్రేమ్‌లాల్ : మంత్రి ఉత్తమ్

**సాక్షి,సిటీబ్యూరో:** క్రమశిక్షణ గల నాయకుడు ప్రేమ్‌లాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. శనివారం ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రేమ్‌లాల్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలవేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమ్‌లాల్ మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఎలాంటి పార్టీ పని అప్పగించిన చిత్తశుద్ధి తో పని చేసిన నాయకుడన్నారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన నాయకులను పార్టీ గుర్తించాలన్నారు. కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో పట్టుదలతో పని చేయడం వల్లనే పార్టీ బలంగా ఉందన్నారు. ప్రేమ్‌లాల్ కుటుంబానికి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రేమ్‌లాల్ స్వచ్ఛమైన హిందీ మాట్లాడి గుర్తింపు తెచ్చుకున్నారని, చాలా క్రమశిక్షణ, ఓపిక ఉన్న నాయకుల్లో ఒకరన్నారు. సంతాప సభలో మాజీ పీసీసీ అధ్యక్షులు కేశవరావ్, వి.హనుమంతరావు, ఎమ్మెల్యే శామ్యూల్, కోదండరెడ్డి, మెట్టు సాయి కుమార్, నర్సింహ రెడ్డి, నూతి శ్రీకాంత్, బొల్లు కిషన్, ఫిరోజ్ ఖాన్, దీపాజ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లలో అసమ్మతి.. అవిశ్వాసాలు..!

- పదవులు కాపాడుకోవడానికి పార్టీ ఫిరాయింపులు
- నేటితో ముగిసిన మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం
- చివరి 10 రోజులలో కమీషన్ల కోసం జోరుగా శంకుస్థాపనలు




మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం

**మేడ్చల్:** అసమ్మతి.. అవిశ్వాసాలు..విహార యాత్రలు.. బుజ్జగింపులు.. చివరకు పార్టీ ఫిరాయింపులు ఇలా మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల, మున్సిపల్ కార్పొరేషన్ల పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలం ముగిసిపోయింది. మేడ్చల్ నియోజకవర్గంలోని 7 మున్సిపల్ కౌన్సిల్‌ల, మూడు కార్పొరేషన్‌ల పాలకవర్గం పదవీకాలం ఈనెల 26(నేటితో)తో ముగియనుంది. అయితే గడిచిన ఐదేళ్లలలో పాలకవర్గం ప్రజా సంక్షేమం కంటే పదవులను కాపాడుకోవడానికి ఐదేళ్ల పుణ్యకాలం కాస్త గడిసిపోయింది.

**మొదటి నుంచి అసమ్మతులే...**

మేడ్చల్ నియోజకవర్గంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలు ఉండగా, జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్‌లు ఉన్నాయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికలలో అన్ని మున్సిపాలిటీలను, అన్ని కార్పొరేషన్‌లను అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. నాడు రాజకీయ హవా నడిపించిన మాజీ మంత్రి మల్లారెడ్డి పార్టీకి సేవ చేసిన వారికి, ప్రజాబలం ఉన్న వారు, సీనియర్లను పట్టించుకోకుండా కేవలం తన అనుచరులను చైర్మన్లు, మేయర్లను చేశారు. దీంతో అన్నింటిలో మొదటి నుంచి అసమ్మతి నెలకుంది.

**విహార యాత్రలు.. ప్యాకేజీలు.. బుజ్జగింపులు**

మేడ్చల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, దమ్మాయిగూడ, మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు అసమ్మతి బావుట ఎగురవేశారు. కౌన్సిలర్లను బుజ్జగించడానికి పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగంలోకి దిగారు. గోవా ట్రిప్పులు, మలేషియా, సింగపూర్, బ్యాంకాక్ వంటి విదేశాల యాత్రాలు, అసమ్మతి గ్రూపులో ఉన్న వారికి లక్షల్లో ప్యాకేజీలు ఇప్పించి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఎవరూ గీత దాటకుండా తనదైన స్టైల్‌లో రాజకీయం నడిపించారు. బీఆర్ఎస్ ఉన్నన్నీ రోజులు కౌన్సిలర్లు నిత్యం అసమ్మతితో రగులుతూనే ఉంటూ బహిరంగ వేదికలపై సొంత పార్టీ మేయర్‌లు, చైర్మన్లపై అవినీతి ఆరోపణలు చేస్తూ రాజకీయాలను రక్తికట్టించారు.

**అధికారం కోల్పోగానే..**

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేడ్చల్ నియోజకవర్గంలోని సగం స్థానిక సంస్థలలో రాజకీయం పూర్తిగా మారిపోయింది. జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేటర్లను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేర్చుకుని ఏకంగా అవిశ్వాసాలు పెట్టి తమ అనుచరులను మేయర్‌లుగా చేసుకున్నారు. మేడ్చల్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల చైర్మన్‌లు కాంగ్రెస్‌లో చేరగా, నాగారం చైర్మన్ బీజేపీలో చేరి తమ పదవులను కాపాడుకున్నారు.

**చివరి సమయంలో అంతా హడావుడి..**

పార్టీ అధికారంలో ఉండి నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నా మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల పాలకవర్గాలు పెద్దగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లు, మురికి కాలువలు, నిర్మించడం తప్ప ఎక్కడా స్పష్టమైన అభివృద్ధి కనిపంచడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నాయకులు తమ పదవులు కాపాడుకోవడానికి ఇచ్చిన సమయం ప్రజలకు ఇవ్వలేదని పలువురు పేర్కొంటున్నారు. అయితే చివరి రోజుల్లో మాత్రం ప్రజాప్రతినిధులు తెగ హడావుడి చేశారు. అప్పటి మొదలు పెట్టని పనులను కూడా ప్రారంభోత్సవాలు చేశారు. అయితే కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ల కోసమే ఇలా హడావుడి చేస్తున్నారంటూ పలువురు బాహటంగానే విమర్శించారు.

# పదవులు లేకున్నా ప్రజాసేవలో ముందుంటాం

నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో చంద్రారెడ్డి

**కీసర:** పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందుంటామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో శనివారం నాగారం సత్యనారాయణకాలనీ కమ్యూనిటీ హాల్‌లో 17వ వార్డు పరిధిలోని కాలనీ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకాలంగా మున్సిపల్ చైర్మన్ హోదాలో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 25 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న తాను ముమ్ముందు కుడా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, హరిబాబు, దిద్య దయాకర్‌రావు, అన్నంరాజు సుమిత్ర సురేష్ , అన్నంరాజు లావణ్య శ్రీనివాష్, కౌకుట్లమమత కృష్ణారెడ్డిడ్డి, కొమురెల్లి అనితా సుధాకర్‌రెడ్డి, చింతల సరితా రమేష్, ఎలిజాల నాగేష్‌గౌడ్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, శ్యాంసుందర్, బాలయ్య, సదానందం, గౌస్, పుండరీకం , వెంకటేశం, కావేరి, రవీందర్, బాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కిషోర్, త్యాగరాజు, దామోదర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు బీజేపీ నాయకుల వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**మేడ్చల్:** మేడ్చల్ పట్టణంలో అర్హత ఉన్న అందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ పట్టణ బీజేపీ నాయకులు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. మేడ్చల్‌లో అర్హత ఉన్న వారికి కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు డబుల్‌బెడ్‌రూం మంజూరు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులు సమగ్ర విచారణ చేసి అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షురాలు శైలహరినాథ్, ప్రధాన కార్యదర్శులు ప్రేందాస్, నాయకులు కిషన్‌రావు, లక్ష్మణ్, రాజు, వంశీవంజరి, అర్జున్ ,శ్రీనివాస్‌గౌడ్, రాఘవరెడ్డి, వంశీరెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ. 2.21 కోట్ల నిధులు కేటాయింపు

**పోచారం:** మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.2.21కోట్ల నిధులను కేటాయిస్తూ పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడి తెలిపారు. శనివారం పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ కెమెరాలు, విలీన గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, ప్రజాపాలన నిర్వహణ, స్టేషనరీ కొనుగోలు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వసతుల కల్పనపై చర్చ జరిగిందన్నారు. ఐదేళ్ల పాలనలో రూ.60కోట్లతో భవనాలు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమినషర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు మహేష్, ధనలక్ష్మి, శ్రీలత, రాజశేఖర్, బాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు అక్రం అలీ,దాసరి శంకర్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన వీడ్కోలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పాలక వర్గం పనితీరును ప్రశంసించారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చైర్‌పర్సన్ పావనీజంగయ్య



శంకుస్థాపన చేస్తున్న పావనీజంగయ్య

**ఘట్‌కేసర్:** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చైర్‌పర్సన్ పావనీజంగయ్య అన్నారు. అంకుషాపూర్, ఘనాపూర్, అవుషాపూర్, ఎదులాబాద్,మర్పల్లిగూడ గ్రామంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్‌తో కలిసి రూ. 60 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని గ్రామాలు అభివృద్ధి చెందాలని పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీబ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు సంగీత, మల్లేశ్, రవీందర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ఉదయ్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులతో ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన గౌడవెల్లి, మునీరాబాద్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, విక్రంరెడ్డి, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు హంసరాణి, మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎన్ఆర్‌జీలో ‘ఏఐ హ్యాక్‌డే-2025’



హ్యాకథాన్‌లో విద్యార్థి బృందం

**పోచారం:** చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ‘ఏఐ హ్యాక్‌డే’ 2025 పేరుతో ఇంటర్నల్ హ్యాకథాన్ ఈవెంట్‌ను హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ, స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఈ విభాగాధిపతి డా. కె. రామేశ్వరయ్య మాట్లాడుతూ సీఎస్ఈ, ఏఐఎంఎల్, డేటా సైన్స్, ఐటీ నుంచి 40 విద్యార్థి బృందాలు హ్యాకథాన్‌లో పాల్గొన్నాయన్నారు. స్వేచ్ఛ మెంటర్ రాకేష్ గుప్తా మాట్లాడుతూ కృత్రిమ మేధను విద్యార్థులు అభివృద్ధి చేయాలన్నారు. ఈవెంట్ కోఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.దుర్గా ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలరో కళాశాల డైరెక్టర్ డా.సీ.వీ.కృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, టీపీఓ కె.శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘ప్రజా పాలన సభలు కావవి.. కాంగ్రెస్ సభలు’




మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి, బస్వరాజ్‌గౌడ్

**ఘట్‌కేసర్:** ప్రజా సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సభలు ప్రజాపాలన సభలు కావని, అవి కాంగ్రెస్ సభలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎంపిక చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సభల పేరుతో పేదలను మోసం చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులో కోసం దరఖాస్తు చేసుకున్న పేదలందరికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మమత శర్మ, నరేశ్, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, శంకర్, సాయిరాం, రమేశ్, నరేందర్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## రైల్వే వంతెన బాధితులకు న్యాయం చేయాలి



టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసిన వంతెన బాధితులు

**ఘట్‌కేసర్:** పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన బాధితులకు న్యాయం జరిగేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌ను శనివారం కలిశారు. ఇళ్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు వచ్చేందుకు కృషి చేయాలని, కోర్టులో డిపాజిట్ చేసిన డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతా జమ చేయించా లని నాయకులను కో రారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, న్యాయవాది రాఘవరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కేటీఆర్, హరీశ్‌రావుల మాటామంతి

**మేడ్చల్ రూరల్:** మాజీ సీఎం కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి చెందడంతో శనివారం ఆమె అంత్యక్రియలు మేడ్చల్ మున్సిపాలిటీ పూడూర్ పరిధిలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు అక్కడే ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు మాట్లాడారు. వేతనాలు సరిగ్గా వస్తున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉందంటూ కార్మికులను ప్రశ్నించారు. వేతనాలు సరిగ్గా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. దీంతో మార్పు అంటే అర్థమైందా.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా తెలుస్తుందా అని అన్నారు. రేవంత్ ప్రభుత్వం అందరిని ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా పూడూర్ శ్మశాన వాటికలో అంత్యక్రియ ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బాబుయాదవ్‌లు పర్యవేక్షించారు.



పారిశుద్ధ్య కార్మికులతో కేటీఆర్, హరీశ్‌రావు

# నేటి నుంచి సంక్షేమ పథకాలు అమలు

గ్రామాల్లో లాంఛనంగా ప్రారంభించేందుకు చర్యలు

**సాక్షి,సిటీబ్యూరో:** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోంటోంది. ఈ క్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందజేయటానికి చర్యలు తీసుకుంటున్నారు. నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను సర్వేలు, గ్రామ సభల ద్వారా ఎంపిక చేశారు. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రామ/వార్డు సభల్లో రేషన్ కార్డుల కోసం 33,435, ఇందిరమ్మ ఇళ్ల కోసం 27,086, రైతు భరోసా కోసం 378, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 1,245 దరఖాస్తులు వచ్చాయి. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొంటున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటరు దినోత్సవంలో చైర్మన్ చంద్రారెడ్డి

**కీసర:** ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగారం జిల్లా పరిషత్ స్కూల్‌లో నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేస్‌యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇక రాంపల్లి ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త ఓటర్లను కమిషనర్ భాస్కర్‌రెడ్డి సన్మానించారు. కీసరలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంఈఓ శశిధర్, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు బిజ్జశ్రీనివాస్, అన్నంరాజు సుమిత్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్



**సాక్షి,సిటీబ్యూరో:** ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకున్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ఉద్యోగులందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ మైదానంలో విద్యార్థులు, యువకులతో కలసి జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్లకార్డులు చేబూని, ప్రత్యేక డ్రెస్సు, టోపీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి నాలుగుసార్లు ఓటరు నమోదు కార్యక్రమానికి అవకాశం కల్పిస్తోందన్నారు. ఓటరు నమోదు కోసం సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బీఎల్‌ఓలను సంప్రదించి ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకుని ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్ కుమార్, డీఆర్‌డీఓ సాంబశివరావు, డీఈఓ విజయకుమారి, ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్, డీపీఆర్‌ఓ స్వర్ణలత, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.